మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 223
పేజీలు : 3

శుక్రవారం
13.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ






## జర్నలిజం ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం





# నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే..

# హాలీవుడ్ వచ్చినట్లే

- కార్యాలయం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం , భరోసా

**టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :** నెట్‌ఫ్లిక్స్ సంస్థను హైదరాబాద్?కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలా మంది ఇలాంటి స్టూడియో కోసం వెయిట్ చేస్తున్నారన్న ఆయన ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రతిభను నెటిఫ్లిక్స్? వెలికితీస్తుందని కితాబిచ్చారు. హైదరాబాద్, నెట్‌ఫ్లిక్స్‌కు దగ్గరి పోలికలు ఉన్నాయని చెప్పారు. నెట్‌ఫ్లిక్స్ టాలెంట్ ఉన్న వాళ్లకు గొప్ప అవకాశాలు కల్పిస్తుందని, ఇప్పుడు గ్లోబల్ సిటీగా హైదరాబాద్ ఎదిగిందని అన్నారు. నెట్?ఫ్లిక్స్? ఐలైన్ స్టూడియోస్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఫిల్మ్? డెవలప్?మెంట్? కార్పొరేషన్ ఛైర్మన్ దిల్? రాజు, తెలుగు అగ్రనటుడు రానాతో కలిసి ప్రారంభించారు. ఇందులో ఐలైన్? స్టూడియోస్ ప్రతినిధులు కూడా ఉన్నారు.నంబర్? వన్? బ్రాడ్?కాస్టర్?గా నెట్?ఫ్లిక్స్? : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని నెట్‌ఫ్లిక్స్ కూడా ఆ దిశగా దృష్టి పెట్టినట్లు ఒకసారి ఆర్టికల్? చదివానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నెట్?ఫ్లిక్స్? భవిష్యత్తులో స్పోర్ట్స్? విభాగంలో నంబర్ వన్ బ్రాడ్‌కాస్టర్‌గా ఎదుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసాను ఇచ్చారు. సినిమాలపై తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని, మూవీస్? చూడటం చాలా ఇష్టమని అన్నారు. ఫ్యూచర్ సిటిలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం పెట్టుకుంటామంటే స్థలం కేటాయిస్తామని, నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కంపెనీని కూడా అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఇలాంటి స్టూడియో ఎంతగానో ఉపయోగపడుతుంది : హైదరాబాద్?లో ఐలైన్ స్టూడియోను ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు రానా అన్నారు. ఐలైన్ వంటి సంస్థ హైదరాబాద్?కి రావడం ఇక్కడి సినిమాలు, అవి సాధించిన విజయాల గురించి చెప్పడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నటులకు, దర్శకులకు, ప్రొడ్యూసర్లకు ఇలాంటి స్టూడియో భవిష్యత్తులో ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. బాహుబలి వల్ల వీఎఫ్?ఎక్స్? అర్థమైంది : గతంలో పరిమితమైన ఆర్థిక వనరులతోనే అదీ కూడా చాలా తక్కువ మంది సినిమాలను నిర్మించేవాళ్లని రానా అన్నారు. ఇప్పుడు సినిమాల్లో సరికొత్తగా టెక్నాలజీ వినియోగం పెరగడం, ఐలైన్ వంటి స్టూడియోలు ఇక్కడికి రావడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. బాహుబలి వంటి సినిమాల కారణంగా వీఎఫ్ఎక్స్ ఎలా ఉంటుంది, అద్భుతాలు ఎలా చెయొచ్చో తెలుసుకున్నట్లు చెప్పారు. సహజంగా షుటింగ్? చేయడం యాక్టర్స్ చూస్తుంటారు, కానీ స్టూడియోలో క్రియేట్ చేసిన ప్రపంచంలో కూడా నటనను నేర్చుకుంటారన్నారు. హైదరాబాద్ నగరం ముఖ్యంగా సినిమా చిత్ర పరిశ్రమ ఈ స్థాయిలో ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. సినిమా పరిశ్రమను ఆనాడు చెన్నై నుంచి ఇక్కడికి రావడానికి ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు స్టూడియోలు ఏర్పాటు చేయడంకో సాకారమైంది. ప్రపంచ స్థాయి టాలెంట్?ను ఇక్కడ ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈరోజు హైదరాబాద్?కు నెట్?ఫ్లిక్స్? వచ్చిందంటే హాలీవుడ్? వచ్చినట్లే. ఇది నా కలకు ముందు అడుగుగా భావిస్తున్నాను. ఈ విషయాన్నే నా మిత్రులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు చెప్పి ఉంటా. ఇదేదో కేవలం టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ కాదు. ప్రస్తుతం ఫోకస్? అంతా హాలీవుడ్? పైనే. నెట్?ఫ్లిక్స్ హైదరాబాద్?లో ఉందని చెప్పడానికి నేను గర్వంగా ఫీలవుతున్నా. నేను అధికారికంగానే చెబుతున్న హాలీవుడ్ ఇక్కడ ఉంది. నా కల త్వరలోనే సాకారం కాబోతుంది. నెట్?ఫ్లిక్స్?ను, ఐలైన్? సీఈవో జెఫ్?ను సంతోషంగా



హైదరాబాద్?కు ఆహ్వానిస్తున్నా" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిసీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంపై తాజాగా ఎక్స్?లో పోస్ట్? చేశారు. " తెలంగాణకు నెట్‌ఫ్లిక్స్‌ను స్వాగతిస్తూ, సృజనాత్మకత, ఆవిష్కరణ, ప్రపంచ ఆకర్షించడానికి ఈ సహకారం ఉంటుంది. హైదరాబాద్, నెట్‌ఫ్లిక్స్ కలిసి ప్రపంచంలో ప్రతిభ, అవకాశాలు, సంస్కృతులను అనుసంధానించే ద్వారాలుగా పనిచేస్తాయి. అంతర్జాతీయ వినోదం, సృజనాత్మక పరిణామానికి అర్థవంతంగా దోహదపడతాయి" అని రాసుకొచ్చారు.

# లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది

- స్పీకర్ సభా గౌరవానికి ప్రతీక అని ఓం బిర్లా వ్యాఖ్య



**టీ మీడియా ,మార్చి 12,ఢిల్లీ బ్యూరో:** దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ అని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ప్రతిపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిన్నటి సభలో వీగిపోయిన నేపథ్యంలో, గురువారం ఓం బిర్లా లోక్‌సభకు హాజరయ్యారు. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై 12 గంటల పాటు చర్చ జరిగిందని, ఈ క్రమంలో తన ప్రవర్తనపై ప్రతిపక్షం ఆందోళన వ్యక్తం చేసిన అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు. తాను ఎల్లప్పుడూ సభ నిర్దేశించిన నియమ నిబంధనలు, విధానాలకు లోబడే విధులు నిర్వర్తించినట్టు తెలిపారు. ఇకపై కూడా తన విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు. మంత్రి అయినా, ప్రతిపక్ష ఎంపీ అయినా, సభలోని ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

### అందరికీ ఆ హక్కు ఉంటుంది!

కొంత మంది సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్న ఆరోపణలపై ఓం బిర్లా స్పందించారు. "ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కొందరు సభ్యులు ఆరోపించారు. వాస్తవానికి మంత్రి అయినా లేదా ప్రతిపక్ష ఎంపీ అయినా, ఏ సభ్యుడైనా సరే, నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని నేను స్పష్టం చేయాలని అనుకుంటున్నాను" అని బిర్లా పేర్కొన్నారు.సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి నిబంధనలు పాటించడం చాలా అవసరం అని ఓం బిర్లా అన్నారు. "సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది. ఈ నిబంధనలను ప్రభుత్వమో లేదా ప్రతిపక్షమే రూపొందించలేదు. నిబంధనలు అనేవి సభ్యులందరికీ సమానంగా వర్తిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు.

### ముందుగా నోటీసు ఇవ్వాల్సిందే!

'ఏ అంశం మీదనైనా మాట్లాడాలని అనుకుంటే, ప్రధాన మంత్రైనా, మరెవరైనా ముందుగా నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాతే వారికి అనుమతి లభిస్తుంది. కనుక ఈ సభలోని ఏ సభ్యునికి కూడా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా మాట్లాడే హక్కు ఉండదు' అని స్పీకర్ ఓం బిర్లా తేల్చిచెప్పారు.

### నా దగ్గర ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఉండవ్?!

కొంత మంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడాలని అనుకున్నప్పుడు, వారి మైక్?లను కట్ చేస్తున్నారనే ఆరోపణలపై ఓం బిర్లా తనదైన శైలిలో స్పందించారు. సభలోని ప్రతి ఒక్కరికీ వాక్ స్వాతంత్ర్యం ఉంటుందని, అయితే వారు నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. "మైక్?ను ఆన్? చేయడానికి, లేదా ఆఫ్ చేయడానికి నా దగ్గర ఎటువంటి స్విచ్? ఉండదు. సభాధ్యక్షులు ఒక సభ్యునికి మాట్లాడడానికి అనుమతి ఇచ్చినప్పుడు మాత్రమే ఆ మైక్ ఆన్ అవుతుంది" అని స్పష్టం చేశారు.

### ప్రతిపక్షాల నిరసనలు

ఓం బిర్లా గురువారం లోక్‌సభకు వచ్చిన సమయంలో, విపక్షాలు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసన వ్యక్తం చేశాయి.

## చాలా ఫిర్యాదులున్నాయి

3లో..

# అమెరికా ఎలా నిర్ణయిస్తుంది

- మోదీ సర్కార్‌పై రాహుల్ ఫైర్?



**టీ మీడియా ,మార్చి 12,ఢిల్లీ బ్యూరో:** వంట గ్యాస్ కొరతపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో ఎల్?పీజీ అంశాన్ని ప్రస్తావించిన రాహుల్, హర్మూజ్ జల సంధి నుంచి పెద్దఎత్తున దిగుమతులు జరగాల్సి ఉందన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో హోర్మూజ్ జలసంధి నుంచి దిగుమతులు ఆగిపోయాయని తెలిపారు. భారత్ ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకని నిలదీశారు. ఈ అంశంపై ఆలోచించగా ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో తనకు సమాధానం దొరికిందని పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉందని రాహుల్‌గాంధీ అనుమానం వ్యక్తం చేశారు.

మిగతా 3లో..

## ఒంటిపూట బడులపై అధికారిక ప్రకటన




**టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :** ఎండలు ముదురుతున్న నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 15 నుంచి విద్యా సంవత్సరం చివరి పని దినం వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ప్రభుత్వం వెల్లడించింది. పాఠశాలలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పని చేస్తాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మిడ్ డే మీల్స్ వడ్డిస్తారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

## యశోద ఆసుపత్రిలో..

# ఫేక్ డాక్టర్ కలకలం

- మత్తు ఇంజెక్షన్ ఇచ్చి 10 తులాల బంగారం చోరీ



**టీ మీడియా, మార్చి 12, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో ఫేక్ డాక్టర్ కలకలం సృష్టించింది. వైట్ కోట్ వేసుకుని డాక్టర్‌లా నటించి.. పేషెంట్లను బురిడీ కొట్టించింది. ట్రీట్‌మెంట్ పేరుతో ఓ రోగికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చి 10 తులాల బంగారం అపహరించింది. అనారోగ్యంతో ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సుధారాణి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నది. గురువారం డిశ్చార్జి కావాల్సి ఉంది. ఈ క్రమంలో ట్రీట్‌మెంట్ పేరుతో పేషెంట్ గదిలోకి వెళ్లిన నకిలీ డాక్టర్.. ట్రీట్‌మెంట్ పేరుతో రోగి బంధువులను బయటకు పంపించింది. అనంతరం మత్తు ఇంజెక్షన్ ఇచ్చి ఒంటిపై ఉన్న 10 తులాల బంగారం అపహరించింది. అనంతరం అక్కడి నుంచి జారుకుంది. కాసేపటికి రోగి బంధువులు లోపలికి వెళ్లి చూడగా ఒంటిపై బంగారం కనిపంచకపోవడంతో ఆందోళన చెందారు. దీనిపై యాజమాన్యాన్ని సంప్రదించగా.. ఆమె ఎవరో తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో రోగి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫేక్ డాక్టర్ కలకలం నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, నర్సింగ్ స్టాఫ్ రూమ్ వద్ద సీసీ కెమెరాల్లో నకిలీ డాక్టర్ కదలికలు రికార్డయ్యాయి. తెలిసిన వ్యక్తేనా? లేక బయటి వ్యక్తినా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మావోయిస్టుల దారెటు

## రాజకీయాల్లోకి వస్తారా

**టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :**
దేశంలో మావోయిస్టుల ఉనికి ఇక ప్రశ్నార్థకమేనా? ఇదివరకు జరిగిన అగ్ర నేతల లొంగుబాటుతో అవుననే సమాధానం వస్తోంది. ఇప్పటికే అగ్ర నేత దేవ్?జీ లొంగిపోగా, 50 ఏళ్ల దండకారణ్యంలో మగ్గిన గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ లొంగుబాటుతో ఇక నక్సల్స్ కథ ముగిసినట్లేనా? దేశంలో తాడిత పీడిత ప్రజల కోసం ఆవిర్భవించిన మావోయిస్టు పార్టీ దాదాపు అర్ధ శతాబ్దం ప్రజల పక్షాన నిలిచింది. దొరలు, పెత్తందారుల రాక్షసత్వానికి నలిగిపోయిన బాధకు గురైన బడుగు బలహీన వర్గాలు, విద్యావంతులు, మేధావులు, యువత అడవి బాట పట్టారు. గిరిజనులు, ఆదివాసీలు నిరుపేదలకు రక్షణగా తుపాకులతో పహారా కాశారు. తమ జీవితాలను త్యాగం చేసి, ఎంతో మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు. పేద ప్రజలను పట్టి పీడిస్తున్న దోపిడీ పెత్తందారుల నుంచి విముక్తి కల్పిస్తూ అనేక మిలిటెంట్ ఉద్యమాలు చేశారు. ఈ ఉద్యమాల్లో ఎన్?కౌంటర్ల పేరుతో వేలాది మంది అమరులయ్యారు.

**మావోయిస్టుల ఉనికి ప్రమాదంలో**
నానాటికీ పెరిగిపోతున్న సాంకేతికత, మారిపోతున్న నాగరికత మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపింది. దండకారణ్యం అబూజ్?మడ్? అడవుల్లో తల దాచుకున్న మావోయిస్టులకు శాస్త్ర పరిజ్ఞానం యమపాశంగా మారింది. ఒక వైపు అంతరించిపోతున్న అడవులు, పెరిగిపోయిన సాంకేతికత, ప్రజల నుంచి ఆశించినంత ఆదరణ లేకపోవడంతో మావోయిస్టు ఉనికి ప్రమాదంలో పడింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కగార్?కు తెరలేపింది. దేశంలో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్?గఢ్?, ఒడిశా, మహారాష్ట్ర అడవుల్లో కేంద్ర బలగాలు సాంకేతికతను ఉపయోగించి మావోయిస్టుల ఏరివేతను లక్ష్యంగా పెట్టుకున్నాయి.



**జన జీవన స్రవంతిలో కలిసిపోతున్న మావోయిస్టులు**
కేంద్ర బలగాలు అడవిలోకి వెళ్లి క్యాంపులు ఏర్పాటు చేసుకుని, ఎన్?కౌంటర్ల పేరుతో వేలాది మందిని తుదముట్టించింది. ఒకవైపు ఆపరేషన్? కగార్?? పేరుతో కేంద్రం ప్రతీకార చర్యలు, మరోవైపు ప్రజల నుంచి ఆదరణ కరవు, అడవులు అంతరించిపోతుండటం మావోయిస్టు?లను ఆలోచనలో పడేశాయి. ప్రజల్లో స్వార్థ ప్రయోజనాలు పెరిగినందున, అడవిని వీడి జనం బాట పట్టాలని మావోయిస్టు? కేంద్ర కమిటీలో తీవ్ర చర్చ జరిగింది. దీనిని కొంత మంది స్వాగతించగా, మరికొంత మంది వ్యతిరేకించారు. తాజా పరిణామాల నేపథ్యంలో వేలాది మంది మావోయిస్టులు లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల చారి, దేవ్? జీ లాంటి అగ్ర నేతలు లొంగిపోగా, హిడ్మా ఎన్?కౌంటర్? పేరుతో హతం అవడంతో అడవుల్లోని అన్నలు ఆయుధం వీడి ఓటు అనే వజ్రాయుధంలో బుద్ధి చెప్పాలని సంకల్పించి పెద్ద ఎత్తున జన జీవన స్రవంతిలో కలిసిపోయారు.

**గణపతి లొంగిపోతే ఉద్యమం ముగిసినట్లేనా**
మావోయిస్ట్? పార్టీ ఉద్యమ అగ్రనేత గణపతి సైతం తొందరలోనే ఢిల్లీలో లొంగిపోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక గణపతి లొంగుబాటుతో మావోయిస్టు? ఉద్యమం ముగిసినట్లేనని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ ఉద్యమాన్ని నడిపించిన కీలక నేతలు, వేలాది మంది లొంగిపోయిన మావోయిస్టులు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే మాతృ పార్టీ అయిన సీపీఐలో చేరాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర కౌన్సిల్? సమావేశాల వేదిక నుంచి పిలుపునిచ్చారు. వారంద`రినీ కలిసికట్టుగా అందరం కూర్చొని నిర్ణయాలు తీసుకుని ప్రజల పక్షాన పోరాటం చేద్దామని సూచించారు. మరోవైపు ఇప్పటికే సీఎం రేవంత్?రెడ్డి దేవ్?జీ లాంటి అగ్ర నేతలతో రాజకీయ ఎజెండాతో భేటీ అయ్యారు.

**ఇవాళ మాజీ మావోయిస్టులు భేటీ**
కాంగ్రెస్?లో చేరాలనుకునే లొంగిపోయిన మావోయిస్టులు పీసీసీ చీఫ్?ను సంప్రదించాలని కోరారు. మావోయిస్టు ఉద్యమాన్ని అర్ధ శతాబ్దం పాటు నడిపిన అగ్ర నాయకులు అత్యంత విద్యావంతులు, మేధావులు కావడం, నిస్వార్థ ప్రయోజనాలు కలిగి ఉండటం తమ పార్టీకి బలం చేకూరుతుందని రాజకీయ పార్టీలు అంతర్గతంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తంగా లొంగిపోయిన మావోయిస్టులు రాజకీయాల్లోకి వస్తారా? వస్తే మాతృ పార్టీ అయిన సీపీఐలో చేరతారా? లేక కొత్త పార్టీ ఏమైనా పెడతారా? వేచి చూడాలి.

## నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే పదవులు

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో వనపర్తి టౌన్ , వనపర్తి మండల నూతన మండల కమిటీలను నియమించడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి నూతన కమిటీలను వేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ,సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని వచ్చే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కాంగ్రెస్ నాయకులు వారధిగా ఉండే విధంగా పనిచేసే సేవ దృక్పథం ఉన్నవాళ్లు కాంగ్రెస్ పార్టీ పదవులు ఎంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా సర్పంచిగా గెలిచిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కి గౌరవం వచ్చే విధంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ తగ్గకుండా చూస్తూ ప్రజా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును పెంచాలని సూచించారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఓబిసి అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ప్రవీణ్ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,ఎంట్ల రవి , సురేష్ , నాగరాజు పాల్గొన్నారు.




## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట మండలం పాలెం గ్రామంలో అగ్రికల్చర్ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ బి. కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం , రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ 2009 సంవత్సరం వరకు కొత్తకోట మండలం వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండేదని ఆనాడే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. కృపాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధి కాకపోయినా ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే తపన ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలలో ఆసుపత్రి నిర్మాణాలను చేపడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక 10 లక్షల రూపాయలకు ఆరోగ్యశ్రీ నిధులను పెంచడం జరిగిందని తెలిపారు. పేదవారు అనారోగ్యంతో కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు పొందిన వారికి అండగా ఉండటానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తుందని అన్నారు. గ్రామంలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకుంటూ ఆరోగ్య నియమాలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామానికి వచ్చిన వైద్యులను చిన్నారెడ్డి అభినందించడం జరిగింది. ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ఇలాంటి మెగా వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మదనపురం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్ , వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి , బీచుపల్లి యాదవ్, రాజు రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పాలెం గ్రామ సర్పంచ్ , వార్డు నెంబర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోట్ల రూపాయల ఆదాయ బాటలో ఆర్టీసీ

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో ఆర్టీసీ పూర్తిగా దివాలా తీసి ఉండేదని.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి డిపోకు వచ్చిన నాలుగు నూతన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేవలం వనపర్తి డిపోకే 15 పల్లె వెలుగు బస్సులు, 11 ఎక్స్ప్రెస్లు,2 డీలక్స్ బస్సులు, 4 ఎలక్ట్రికల్ బస్సులు మొత్తం 32 కొత్త బస్సులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. గత బీఆర్ఎస్ హయంలో వనపర్తి డిపోకు సంబంధించి రోజుకు రూ. 4లక్షలు ఉండే ఆర్టీసీ ఆదాయం నేడు 30 నుంచి 35 లక్షలకు పెరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే కేవలం వనపర్తి డిపోకే దాదాపు 10 కోట్ల పైన ఆదాయం లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి డిపోలో ప్రస్తుతం 118 బస్సులు ఉన్నాయని మరో 30 నుంచి 40 కొత్త బస్సులను డిపోకు తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి వారికి నెలకు 70000 ఆదాయం వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నిజాం కాలంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ డిపో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లె మార్గానికి ఆర్టీసీ సర్వీసుల సేవలు అందేలా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలు లేని గ్రామసభ పెట్టిన సర్పంచ్, ఉపసర్పంచ్

**టీ మీడియా ,మార్చి 12,పెబ్బేరు,**
పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు అయితే ఈ గ్రామసభ ఉపాధి హామీ పథకం విషయమై నిర్వహించినప్పటికీ గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు ఆ గ్రామసభలో సర్పంచ్ ఉపసర్పంచ్ కార్యదర్శి కొంతమంది వార్డు సభ్యులు మాత్రమే హాజరయ్యారు ప్రజలకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా గ్రామసభ నిర్వహించడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా గ్రామ ప్రజలు లేకుండా గ్రామసభ నిర్వహించాలని మన రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చిందా అని ప్రజలు ఆలోచనలో పడ్డారు. గ్రామసభలో ప్రజలు లేకుండానే మైక్ పట్టుకోని అధికారులు మాట్లాడుతుంటే ఖాళీ కుర్చీలకు చెవులు వచ్చినట్లుగా ఉంది పంచాయతీ కార్యదర్శి కనీసం ఆలోచన చేయాలి గ్రామ ప్రజలకు తెలియజేయకుండా గ్రామసభ నిర్వహించకూడదని కనీసం వాట్సాప్ గ్రూపులోనైనా పెడితే తెలిసి ఉండేది ఈరోజు పెట్టిన గ్రామసభలో ఏమైనా కుంభకోణాలు ఉన్నాయా ఇంటి పన్నులు కట్టాలని వాట్సప్ లో మీ కారోబార్ బాగానే ఇది తెలియక పోయిందా గ్రామసభలో ప్రజలు పాల్గొనకపోతే స్థానిక సమస్యలను చర్చించే అవకాశం కోల్పోతారు గ్రామసభ అనేది 18 ఏళ్లు పైబడిన గ్రామస్తులందరితో కూడిన సంస్థ దీనిని సంవత్సరానికి కనీసం 2లేదా 4 సార్లు నిర్వహించాలి కానీ ఇలాంటి సందర్భాల్లో ఇవి కేవలం అధికారిక రికార్డుల కోసమే నిర్వహిస్తున్నట్లుగా మారుతున్నాయి గ్రామస్థులకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా గ్రామసభను నామమాత్రంగా నడపడంపై తీవ్ర అభ్యంతరాలు ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి.




## ఎమ్మెల్యే సొంత మండలానికే రోడ్డు గతిలేదు

- నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులెట్లా తెస్తాడు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ కేంద్ర విద్యాలయ సంఘటన 03.10.2025 రోజు 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని అందులో భాగంగానే జిల్లా నాగవరం శివారులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జరగనుందని నూతన భవన నిర్మాణం జరిగే వరకు రాజపేట శివారులోని యూత్ ట్రైనింగ్ సెంటర్ 2026-27 అకాడమిక్ ప్రారంభం కానున్నదని బాలవికాస వన్ - త్రీ , 1-5 సింగిల్ సెక్షన్లు అకాడమిక్ ప్రారంభం తర్వాత ప్రతి సంవత్సరం అప్ గ్రేడ్ ఉంటుందని తెలియజేస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు ఎనలేని కృషి ఫలితంగా కేంద్రీయ విద్యాలయం మంజూరు జరిగిందని కానీ స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి అన్ని తానే చేశానని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం నిర్వహించుకోవడం సిగ్గుచేటని , కేంద్రీయ విద్యాలయానికై గత పార్లమెంటు సభ్యులు కొట్లాడినప్పుడు మీరు కేవలం ఎంపీటీసీగా ఉన్న విషయం గుర్తు చేసుకోవాలని ఏ రోజు కూడా కేంద్రీయ విద్యాలయం కొరకు ఒక ప్రెస్ మీట్ గాని ఒక్క అడుగు కూడా వేయని మెఘా రెడ్డి మంజూరైన విద్యాలయానికి తానే హక్కుదారుడినని చెప్పుకోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే కేంద్రీయ విద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చింది భవిష్యత్తులో నూతన బిల్డింగుకు, విద్యావసరాలకు ఏ ప్రభుత్వం నిధులు ఇస్తుందో పూర్తి వివరాలతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని బిజెపి డిమాండ్ చేస్తుందని మూడేళ్లయిన సొంత మండలానికి బీటి రోడ్డు వేసుకోలేని శాసనసభ్యులు నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులు తెచ్చారంటే నమ్మడానికి వనపర్తి ప్రజలు అమాయకులు కాదని ఎద్దేవా చేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా ఉపాధ్యక్షులు భాషెట్టి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భోజన ప్రియులకు పిస్తా హౌస్

- షాకింగ్ న్యూస్

**టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :**
గల్ఫ్‌లో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు హైదరాబాద్ నగరంలోని హోటల్ రంగంపై కూడా పడుతోంది. ముఖ్యంగా వాణిజ్య ఉపయోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల సరఫరా తీవ్రంగా దెబ్బతినడంతో అనేక హోటళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్యాస్ కొరత కారణంగా వంట ప్రక్రియలో అంతరాయం ఏర్పడటంతో హోటల్ యజమానులు ప్రత్యామ్నాయ మార్గాల కోసం వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలో బొగ్గు, కట్టెల వినియోగం మళ్లీ పెరుగుతున్నట్లు హోటల్ వ్యాపారులు చెబుతున్నారు. సాధారణంగా పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు రోజుకు భారీ సంఖ్యలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తాయి. కానీ ఇటీవల గ్యాస్ సరఫరాలో వచ్చిన అంతరాయం కారణంగా అవసరమైన సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హోటళ్ల కార్యకలాపాలు ప్రభావితమవుతున్నాయి. దీనివల్ల కొంతమంది హోటల్ యజమానులు పాత విధానాలకు తిరిగి వెళ్లి బొగ్గు, కట్టెలను ఉపయోగిస్తూ వంటలు చేస్తున్నారు. ముఖ్యంగా బిర్యానీ వంటి వంటల కోసం కట్టెలను వాడుతున్నారు. గ్యాస్ కొరత ప్రభావం కేవలం హోటల్ యజమానులకే కాకుండా వినియోగదారులపై కూడా పడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో బిర్యానీకి ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని హోటళ్లలో బిర్యానీ తయారీ తగ్గిపోవడంతో వినియోగదారులు ప్రత్యామ్నాయంగా హలీం వంటి వంటకాలను ఎక్కువగా ఆర్డర్ చేస్తున్నట్లు హోటల్ యజమానులు చెబుతున్నారు. బిర్యానీ అందుబాటులో లేకపోవడం వల్ల వినియోగదారుల అభిరుచుల్లో కూడా తాత్కాలిక మార్పు కనిపిస్తోంది. ఇక ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సర్వీసులపైనా ఈ పరిస్థితి ప్రభావం చూపుతోంది. గ్యాస్ కొరత కారణంగా పూర్తిస్థాయిలో వంటలు చేయలేకపోవడంతో కొన్ని హోటళ్లు తమ ఆన్‌లైన్ ఆర్డర్లను తగ్గించాయి. కొన్ని చోట్ల అయితే పూర్తిగా ఆన్‌లైన్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసిన పరిస్థితి కనిపిస్తోంది. దీనివల్ల ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆహారం ఆర్డర్ చేసే వినియోగదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లో ప్రముఖ హోటళ్లలో ఒకటైన పిస్తా హౌస్‌లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ కొరత కారణంగా అక్కడ అందించే సుమారు 750 రకాల ఫుడ్ ఐటమ్స్‌లో చాలా వరకు తాత్కాలికంగా నిలిపి వేసినట్లు తెలిపింది. సరిపడా గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో పరిమిత సంఖ్యలోనే వంటకాలు అందిస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చే వినియోగదారులు కూడా తక్కువ ఎంపికలతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్యాస్ కొరత కారణంగా హైదరాబాద్ నగరంలోని హోటల్ రంగం గణనీయమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. సరఫరా పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి చేరుకోకపోతే హోటళ్ల కార్యకలాపాలపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వినియోగదారులు కూడా తమకు ఇష్టమైన వంటకాలు అందుబాటులో లేకపోవడంతో కొంత అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి త్వరగా సద్దుమణిగి గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వస్తేనే హోటల్ రంగం మళ్లీ సాధారణ స్థితికి చేరుకునే అవకాశముందని వ్యాపారులు భావిస్తున్నారు.




## కుమారి ఆంటీకి కష్టమొచ్చింది

- గ్యాస్ సిలిండర్ల కొరతతో బిజినెస్ డల్

**టీ మీడియా ,మార్చి 12, మాదాపూర్ :**సోషల్ మీడియా సెన్సేషన్ కుమారి ఆంటీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. హైదరాబాద్ మాదాపూర్ ఐటీసీ కోహినూర్ సమీపంలో స్ట్రీట్ ఫుడ్ అమ్ముతూ నెట్టింట బాగా వైరల్ అయ్యారామె. వెజ్, నాన్ వెజ్ భోజనాలను సరసమైన ధరలకే రుచికరంగా అందిస్తుండడంతో ఆమె వద్దకు ఫుడ్ లవర్స్ క్యూ కట్టారు. అలాగే ఫుడ్ వ్లాగర్స్, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు, యూట్యూబ్ వాళ్లు క్యూ కట్టారు. దీంత ట్రాఫిక్ జామ్ ఏర్పడడం, ఫుడ్ స్టాల్ తీసేయాలని పోలీసులు ఆదేశాలు జారీచేయడం, చివరకు సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవడం.. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లో కుమారీ ఆంటీ పేరు బాగా మార్మోగిపోయింది. ఆ మధ్యన జబర్దస్త్ తో పాటు కొన్ని టీవీ షోల్లోనూ సందడి చేశారామె. ఇప్పుడు వంట గ్యాస్ కొరత నేపథ్యంలో మరోసారి వార్తల్లో నిలిచింది కుమారి ఆంటీ. గత కొద్ది రోజులుగా సిలిండర్ల సరఫరా సరిగ్గా లేకపోవడంతో ఆమె స్ట్రీట్ ఫుడ్ బిజినెస్ డల్‌గా సాగుతోందట. సాధారణంగా రకరకాల వంటకాలు, కూరలతో కస్టమర్లను ఆకట్టుకునే ఆమె ఇప్పుడు గ్యాస్ కొరతతో ఎక్కువ రకాల కూరలు వండలేకపోతుందట. ఈ మేరకు ఓ టీవీ ఛానెల్ వేదికగా తన ఆవేదనను వ్యక్తం చేసింది కుమారి ఆంటీ. హైదరాబాద్ మార్కెట్లో కమర్షియల్ సిలిండర్ల పరిస్థితి దారుణంగా మారింది. దాదాపు 8 వేల రూపాయలు పెడతామన్నా కూడా సిలిండర్లు దొరకని పరిస్థితి. పోనీ ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యి మీద వంట చేద్దామంటే, ఇంటి ఓనర్లు ససేమిరా అంటున్నారు. చివరకు గత్యంతరం లేక చిన్న చిన్న గ్యాస్ సిలిండర్లను 6 వేల రూపాయలకు కొనుగోలు చేసి వంటలు చేస్తున్నాను. ఈ గ్యాస్ కొరతతో నా బిజినెస్ బాగా డల్ అయిపోయింది. లాభాల కంటే నష్టాలే ఎక్కువగా వస్తున్నాయి. అయినా సరే కస్టమర్ల కోసం నష్టాలను భరిస్తూనే బిజినెస్ భరిస్తూనే ఉన్నాను. బయట హోటళ్లలో రేట్లు పెరిగినప్పటికీ నేను మాత్రం పాత ధరలకే కస్టమర్లకు భోజనం అందిస్తున్నాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఈ ప్రజలే నాకు అండగా నిలిచారు. ఆ కృతజ్ఞతా భావంతోనే ధరలు పెంచకుండా భోజనం అందిస్తున్నాను. ప్రభుత్వం త్వరలోనే దీనిపై ఒక మంచి నిర్ణయం తీసుకుంటుందని అనుకుంటున్నాను' అని చెప్పుకొచ్చింది కుమారి ఆంటీ.



## అధిక ధరలకు యూరియా విక్రయం

- అడుగుతే ఎదురు తిరుగుతున్న వ్యాపారులు

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరతను ఆసరాగా చేసుకుని వ్యాపారులు ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారు. 45 కేజీల సబ్సిడీ యూరియా బ్యాగ్ రూ. 242-268 మధ్య ఉండగా, కొందరు రూ. 320 నుండి 400 పైగా వసూలు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఈ అక్రమాలు జరుగు తున్నాయని రైతులు అంటున్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా వ్యాపారుల అవి ఏమి పాటించడం లేదు. గురువారం వనపర్తి జిల్లా పానగల్ మండలం దావాసిపల్లి గ్రామం ఎన్వి ట్రేడర్స్ యూరియా అధిక ధరకు విక్రయిస్తున్నారు. రైతుల అడిగితే నేను ఇచ్చేది 320 అని అంటు బెదిరిస్తున్నాడు. ఇష్టమున్నతో చెప్పుకోండి అంటూ రైతులకు ఎదురు మాట్లాడుతున్నారు అని రైతులు తెలిపారు.





## సామాజిక స్పృహను అలవర్చుకోవాలి

- వైస్ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తి ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు ప్రోగ్రామ్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇ.రామరాజు యాదవ్ అధ్యక్షతన గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉప సర్పంచ్ కే పోలికమ్మ, అతిథిలుగా ఏఈఓ కవిత , గ్రామ వార్డు మెంబర్ బాలకృష్ణ, గుండాల మల్లేష్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ గొల్ల కొండన్న, గొబ్బూరి నాగన్న, గొబ్బూరి విష్ణు, రాములు, భారతయ్య, కావలి బాలరాజు, గ్రామ యువకులు రాజు, పుట్ట బాలరాజు, గుండాల సురేష్ శివ , చింటూ ఆత్మీయ అతిథిగా డాక్టర్ కే దామోదర్ రెడ్డి, విష్ణుమూర్తి , విచ్చేయడం జరిగింది. శివ కుమార్ మాట్లాడుతూ మహిళా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రావడం అభినందనీయమని కొనియాడారు. పచ్చదనం పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని తెలియజేశారు. అలాగే విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ చదువుతోపాటు సామాజికమైన అంశాలపైన సమగ్రమైన అవగాహన కలిగినప్పుడే మహిళలు రాణించగలుగుతారు అని సూచించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, డాక్టర్ జి.సుష్మ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

## భవిష్యత్తులో గ్రామ అధ్యక్షులకే కీలక బాధ్యతలు

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**
కాంగ్రెస్ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తకు సముచిత గౌరవం కాంగ్రెస్ ఇస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. టీపీసీసీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నుకోన్నున్న మండల, పట్టణ అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠం వేయబోతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, బూతు అధ్యక్షులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించనుందన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యవర్గానికి త్వరలో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఓబీసీ నాయకులు కోట్ల రవి, మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సాయి చరణ్ రెడ్డి, ఆదిత్య, పాండు సాగర్, సీనియర్ నాయకులు రహీమ్, జనార్ధన్ సాగర్, తిరుపతయ్య, బి.కృష్ణ, చంద్రమౌళి, కదిరే రాములు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.



# అమెరికా ఎలా నిర్ణయిస్తుంది



## రూల్స్ ప్రకారం ఇలా మాట్లాడకూడదు: ఓం బిర్లా

అయితే రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా, స్పీకర్ ఓం బిర్లా? ఆయనను వారించారు. "దేశంలో నెలకొన్న గ్యాస్? కొరతపై మాట్లాడేందుకు అనుమతి కోరుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన నోటీసు ప్రతి నా దగ్గర ఉంది. ఆ విషయంపై మాట్లాడడానికి నేను ఆయనకు అనుమతి ఇచ్చాను. అయితే, బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండి కూడా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఇతర అంశాలపై చర్చించడం పార్లమెంట్ నియమ, నిబంధనలకు, విధానాలకు విరుద్ధం. నేను మీకు (రాహుల్? గాంధీ) మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పార్లమెంట్ ఈ విధంగా పనిచేయదు. పార్లమెంట్ కేవలం నియమనిబంధనలు, విధానాలకు అనుగుణంగానే పనిచేస్తుంది" అని అన్నారు.

## నో ప్రోబ్లమ్?

రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్? సింగ్ పురి సమాధానం ఇచ్చారు. దేశంలో గృహ వినియోగదారులకు అందించే వంట గ్యాస్? (ఎల్?పీజీ) సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. తాము ఎప్పటికప్పుడు పరిస్థితులను చక్కదిద్దుతున్నామన్నారు. అంతేకాదు పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ సరఫరాలో కూడా ఎలాంటి కొరత లేదని స్పష్టంచేశారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని చెప్పారు.కాగా, భారత్? 60 శాతం ఎల్పీజీని గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్టు హర్దీప్‌సింగ్ పేర్కొన్నారు. సిలిండర్ల సరఫరాలో ఆస్పత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25, గ్రామాల్లో 45 రోజుల గడువు విధించినట్టు వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి నుంచి నౌకలు ఆగిపోవడం ఇదే తొలిసారని, ప్రపంచం ఇలాంటి చమురు సంక్షోభం ఎన్నడూ చూడలేదని హర్దీప్‌సింగ్ పేర్కొన్నారు.

## ప్రియాంక గాంధీ అసహనం

కాగా, పశ్చిమాసియా వివాదంపై, ఎల్?పీజీ గ్యాస్ కొరతపై లోక్?సభలో రాహుల్ గాంధీని మాట్లాడకుండా అడ్డుకున్నారని వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తనదైన శైలిలో స్పందించారు. 'ప్రతిరోజూ సభ ఇలానే జరుగుతోంది' అంటూ సునిశిత విమర్శలు చేశారు.

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మోదీ పేరు

ప్రధాని మోదీ ఎప్?స్టీన్ ఫైల్స్?లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీనిని ఎన్?డీఏ తీవ్రంగా ఖండించింది. అయితే అమెరికాతో భారత్? చేసుకున్న ట్రేడ్? విషయంలో మోదీ సర్కార్? పూర్తిగా రాజీపడిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ఎప్?స్టీన్? ఫైల్స్?లో మోదీ పేరు ఉండడమే ఇందుకు కారణమని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు మన దేశానికి అమెరికా అనుమతి ఇచ్చింది. దీనితో ఎప్?స్టీన్ ఫైల్స్ విషయంలో తమ వాదనకు మరింత బలం చేకూరిందని తాజాగా రాహుల్ గాంధీ లోక్?సభలో ఆరోపించారు.

## ప్రాణాలు విడిచిన ప్రాణ స్నేహితులు..

**చంద్రుగొండ, మార్చి 12, మహబూబాబాద్ :**



మహబూబాబాద్ జిల్లాలో విషాద సంఘటన జరిగింది.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణ స్నేహితులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.. హైదరాబాద్‌కు వెళ్తున్న మరో స్నేహితుడికి సెండ్ ఆఫ్ చెప్పి వస్తూ ఆ ఇద్దరు తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయారు.. దీంతో ఇరు కుటుంబాలలో ఊహించని విషాదం అలముకుంది.. చిన్నప్పటి నుంచి కలిసి మెలిసి తిరిగిన వీరి స్నేహం మరణంలోనూ వీడలేదు.. ఒకరిపై మరొకరు పడి ప్రాణాలు కోల్పోయిన దృశ్యాలుచూసి ఊరంతా బోరుమంటుంది. మహబూబాబాద్ జిల్లా లక్షతండా వద్ద ఈ ప్రమాదం జరిగింది.. ఇద్దరు యువకులు బైక్ పై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరి యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.. ప్రమాద సమయంలో ఒకరికొకరు హత్తుకొని ప్రాణాలు విడిచారు. మృతులు ఇద్దరు మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్, భిక్షంలుగా గుర్తించారు.. వీళ్లిద్దరూ మరో స్నేహితుడు హైదరాబాద్‌కు వెళ్తుండగా అతనికి సెండ్ ఆఫ్ చెప్పి బస్సు ఎక్కించి స్వగ్రామానికి తిరిగి వెళుతున్నారు.. ఈ క్రమంలో లచ్చతండా వద్ద వీరు వెళ్తున్న బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.. ఇద్దరు స్నేహితులు ఒకరిపై మరొకరు పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు..చిన్నప్పటినుండి కలిసిమెలిసి తిరిగిన ఈ ఇద్దరు స్నేహితులు మరణంలోనూ స్నేహం వీడలేదు.. వీరి మరణవార్త తెలియగానే ఊరంతా బోరుమంటుంది.. కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు డెడ్ బాడీస్ ను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.. ఆస్పత్రి పరిసరాలతో పాటు స్వగ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఆర్టిసినీ దివాళా తీయించిన రేవంత్ రెడ్డి

- నందిమల్ల అశోక్


**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :**



బిఆర్ఎస్ హయాములో ఆర్టిసి దివాళా తీసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అనడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ విమర్శించారు.నాలుగు కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ప్రైవేటు యాజమాన్యంలోనివి వాటిని తాము సాధించామని చెప్పడం సిగ్గుచేటు. ఎలక్ట్రిక్ బస్సులతో కార్మికులను తగ్గించి ఆర్.టి.సి సంస్థను ప్రైవేటు పరం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అశోక్ ఆరోపించారు.కె.సి.ఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిసి సంస్థను లాభాలభాటలో నడిపారని,కె.సి.ఆర్ ఉన్నపుడే కార్మికుల జీతాలు పెరిగాయని,ఆర్.టి.సి కార్మికులకు 64శాతం పి.ఆర్.సిఇవ్వడంజరిగిందని,కె.సి.ఆర్ ప్రభుత్వంలో ఆర్టిసినీ విలీన ప్రక్రియ దాదాపు పూర్తి చేయడం జరిగిందని అశోక్ అన్నారు.రేవంత్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్.టి.సి సంస్థను ప్రభుత్వంలో విలీన ఫైల్ మీద సంతకం పెడతానని చెప్పి రెండున్నర ఏండ్లు అయిన దిక్కులేదని అశోక్ ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే చెప్పినట్లు ఆర్.టి.సి లాభాల బాటలో ఉంటే కొత్త ఉద్యోగాలు ఎందుకుఇవ్వలేదనిఅశోక్‌ప్రశ్నించారు.కార్మికులకు పనిభారం పెరిగి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయని అశోక్ గుర్తు చేశారు.2014 నుండి 2018వరకు ఎంత ఆదాయం ఆర్.టి.సి ఆర్జించిన విషయం రికార్డులలో ఉంటుందని వనపర్తి డిపోలో నెలకు సగటున 15లక్షల ఆదాయంతో కోట్ల రూపాయల లాభాలతో ఆర్.టి.సి నడిచిందని నందిమల్ల అశోక్ అన్నారు. నిజంగా ఆర్.టి.సి డిపో 10కోట్ల రూపాయల లాభాలతో నడుస్తుంటే రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు రావలసిన బెనిఫిట్స్, ప్రస్తుత ఉద్యోగులకు పి.ఆర్.సి ఎందుకు ఇవ్వడం లేదని అశోక్ ప్రశ్నించారు.మహిళల భాగస్వామ్యం అనడం హాస్యాస్పదం.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ముందడుగు వేయకపోగా ఇస్తామన్న ప్రతి మహిళకు 2500కూడా దిక్కులేదని అంతేకాకుండా ఆర్.టి.సి బస్సుల కొనుగోలులో మహిళల భాగస్వామ్యం అనడం హాస్యాస్పదం అని విమర్శించారు.ఆర్.టి.సి సంస్థను క్రమంగా ప్రైవేటు పరం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెట్టడానికి చేస్తున్న ప్రకటనలు మాత్రమేనని అశోక్ అన్నారు.ఈ సమావేశంలో యువత అధ్యక్షులు సూర్యవంశం. గిరి,నాయకులు ఎ. కే.పాషా, అలీమ్ ఉన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో మార్కెట్ వైస్ చైర్మన్

**టీ మీడియా, మార్చి 12,పెబ్బేరు :**



పెబ్బేరు పట్టణంలోని గంగమ్మ తల్లి ఉత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగింది చివరి రోజున అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డిని మత్స్య కారుల సంఘం సభ్యులు సన్మానించడం జరిగింది అనంతరం ఆ చల్లని తల్లి ఆశీస్సులు పెబ్బేరు మండల ఉమ్మడి మండల ప్రజలందరి పై ఉండాలని గంగమ్మ తల్లి అమ్మవారినీ దర్శించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి భీముడు బాలస్వామి శాంతన్న బుచ్చన్న శ్రీనివాస్ గౌడ్ బోలగారి సత్యం యాదవ్ నాగరాజుబోలగారి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గంగమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ఠ విజయవంతం

**టీ మీడియా మార్చి 12 పెబ్బేరు :**

గురువారంపెబ్బేరుపట్టణంలోగల మిట్ట ఆంజనేయ స్వామి ఆలయం పక్కన నూతన గంగమ్మ తల్లి ప్రతిష్ఠ మూడు రోజుల కార్యక్రమంలోచివరి రోజైన ప్రతిష్ఠ కార్యక్రమానికి మత్స్య కారుల ఇంటినుండి గంగమ్మ తల్లి గుడివరకు బోనాలతో ముదిరాజ్ లబిడ్డలు ఆడపడుచులు పెబ్బేరు పట్టనం నుండి ప్రజలు అత్యధికంగా తరలి అమ్మవారికి బోనాలు భక్తి శ్రద్ధలతో సమర్పించారు ఇట్టి కార్యక్రమానికి పెబ్బేరు మండల ముదిరాజ్ పెద్దలు పట్టణ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందనీ మత్స్య కారుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా అయిందని అన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాలెండర్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు


**టీ మీడియా మార్చి 12 ముదిగొండ**



వెంకటాపురం గ్రామంలో డిప్యూటీ సీఎం గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చి రామయ్య సూచన మేరకు బట్టి విక్రమార్క ఫోటోతో కూడిన క్యాలెండర్లను గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు గంట వెంకట్రావు కార్యకర్తలతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట కృష్ణ, సేవాదల్ అధ్యక్షులు చిర్ర శీను, కాంగ్రెస్ నాయకులు కట్ల పుల్లయ్య, కందుల దేవేందర్, కట్ల సత్యనారాయణ, కృష్ణమోహన్, కాంతారావు, గంట శ్రీను, వెంకటేశ్వర్లు, మస్తాన్, ఎస్.కే చిన్న మస్తాన్, బంక శ్రీకాంత్, దర్శి శ్రీకాంత్, బంక నాగేశ్వరావు, సొసైటీ నాగేశ్వరావు, నెమలి సునీల్, బంక పుల్లయ్య, విసంపల్లి నరేష్, నెమలి ఉపేందర్, కాంపాటి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చాలా ఫిర్యాదులున్నాయి

### -అటవీశాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి



**టీ మీడియా ,మార్చి 12, అమరావతి బ్యూరో :** రాష్ట్రానికి పెట్టుబడులను రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు 3జ ఫార్ములాను నిర్దేశించారు. కమిట్మెంట్, కన్విన్స్, కో-ఆపరేట్ అనే మూడు సూత్రాలతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లు పోటీ పడాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం మాట్లాడారు. అటవీశాఖ అధికారుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో అటవీ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు పీపుల్స్ ఫ్రెండ్లీగా మారాలంటూ సూచించారు. పోలీస్ పీపుల్స్ ఫ్రెండ్లీగా మారారు కానీ ఫారెస్ట్ మారలేకపోతోందంటూ కామెంట్ చేశారు. అటవీ శాఖ అధికారుల తీరు వల్ల ఇటీవల కాలంలో ఏర్పడ్డ ఇబ్బందులను సమావేశంలో సీఎం ప్రస్తావించారు. హిందూపూర్ వద్ద ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుకు ఆలోచిస్తున్నామని వెల్లడించారు. అటవీ శాఖపై అనేక ఫిర్యాదులు : అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. దీనిపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రితో మాట్లాడానని, మళ్లీ మరోసారి మాట్లడతానన్నారు. గ్రీన్ కవర్ పెంచండి, బయోడైవర్సిటీకి వెళ్లాలి, ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలని సూచించారు.ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పని చేయాలని గుర్తుంచుకోవాలని చంద్రబాబు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని సూచించారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్?ను గుర్తించాలన్నారు. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు.ఆ రోజు తొక్కిసలాట అయ్యే పరిస్థితి : గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా అని ప్రశ్నించారు. శ్రీశైలంలో వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు, ఆ తర్వాత రోజు తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చిందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించిందని మండిపడ్డారు.

ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ

మరోవైపు వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టు, ఆర్టీఐహెచ్ ఇంటిగ్రేషన్, హీట్ వేవ్స్?పై కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. తక్కువ వ్యయంతో పోర్టబుల్?గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలని సూచించారు. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దామన్నారు. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలు ఉన్నాయన్న సీఎం, వడగాలుల వల్ల విషయంలో ముందుగానే ప్రచారం చేపట్టాలన్నారు.ఉపాధి హామీ కూలీలకు జాగ్రత్తలు : ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదని తెలిపారు. పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం, ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు బీమా పథకాన్ని కూడా సమర్ధంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.అలాగే పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. అదే విధంగా హైదరాబాద్?ను ప్రమోట్ చేయడం వల్లే ×ూదీ వచ్చిందని గుర్తు చేశారు. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

## వార్ ఎఫెక్ట్ నిలిచిన కొబ్బరి ఎగుమతులు

### - ఆందోళనలో రైతులు



**టీ మీడియా ,మార్చి 12,హైదరాబాద్ బ్యూరో :** పశ్చిమ ఆసియాలో భీకర యుద్ధం జరుగుతున్న వేళ కోనసీమ కొబ్బరి ఎగుమతులకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఎగుమతి చేసిన కొబ్బరి కాయల కంటైనర్లు నౌకాశ్రయాల్లో నిలిచిపోవడంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. శ్రీరామనవమికి ఏటా ధరలు పెరుగుతుండగా ఈసారి పతనం కావడం వల్ల రైతులు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.నిలిచిపోయిన కొబ్బరి కాయల కంటైనర్లు : ఇరాన్?పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా చేస్తున్న యుద్ధ ప్రభావం కొబ్బరి ఉత్పత్తులపైనా పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక కొబ్బరి పంట దేశంలోనే ప్రసిద్ధి. గల్ఫ్ దేశాలకు తమిళనాడు, ఏపీల నుంచి ఓడల ద్వారా కొబ్బరి కాయలు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం రంజాన్ మాసంలో గల్ఫ్ దేశాల్లో కొబ్బరికి మంచి డిమాండ్ ఉంది. కువైట్, ఒమన్, దుబాయ్, ఇరాన్, సౌదీలకు కొబ్బరికాయలు ఎగుమతులు చేస్తున్నారు.యుద్ధం భీకరంగా జరుగుతున్న వేళ ముంబై, చెన్నై, తూత్తుకుడి పోర్టుల దగ్గర కొబ్బరి కాయలతో ఉన్న కంటైనర్లు నిలిచిపోయాయి. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో, సరకు రవాణా ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియని అనిశ్చిత పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా ఓడ రేవుల్లో ఉన్న కొబ్బరికాయల్ని అక్కడే తక్కువ ధరకు విక్రయించుకుని కొబ్బరి వ్యాపారులు నష్టపోతున్నారు.డీలాపడిన కొబ్బరి మార్కెట్ : గత ఏడాది కోనసీమలో సెప్టెంబరు నుంచి డిసెంబర్ వరకు కొబ్బరికాయల ధరలు అనూహ్యంగా పెరిగాయి. వెయ్యి పచ్చి కొబ్బరి కాయల ధర రూ.25 నుంచి రూ.27 వేలకు ఎగబాకింది. ఆ తర్వాత మార్కెట్?లో చోటు చేసుకున్న ప్రతికూల వాతావరణంలో ధరలు తగ్గుతూ వచ్చాయి. ఈ ఏడాది జనవరి నుంచి రైతులకు ధరలు కాస్త ఊరటనిచ్చాయి. గత నెలలో శివరాత్రి మహా పర్వదినానికి కూడా వెయ్యి పచ్చి కొబ్బరికాయల ధర రూ.18 నుంచి రూ.20 వరకు పెరిగింది. యుద్ధం ప్రభావంతోపాటు శ్రీరామనవమికి పెద్దగా డిమాండ్ లేకపోవడంతో కోనసీమ కొబ్బరి మార్కెట్ డీలా పడిపోయింది.రైతులకు అంచనాలు తారుమారు : యుద్ధం నేపథ్యంలో కొబ్బరికాయల ఎగుమతులు నిలిచిపోయాయి. తమిళనాడు నుంచి అధికంగా పచ్చి కొబ్బరికాయల ఎగుమతులు జరుగుతున్నాయి. అలాగే ఏపీలో శ్రీరామనవమికి కొబ్బరికాయలకు మంచి ధర వస్తుందని ఆశించిన రైతులకు భంగపాటు తప్పలేదు. యుద్ధ ప్రభావంతో కోనసీమలోని కొబ్బరి మార్కెట్?లో ప్రస్తుతం వెయ్యి కొబ్బరి కాయలు రూ.13 నుంచి రూ.14 వేలకు ధర పతనమైంది. ఏటా శ్రీరామనవమికి కొబ్బరి కాయల ఎగుమతులు పెరిగి ధర కూడా ఆశాజనకంగా ఉంది. అదే ఆశతో రైతులు, వ్యాపారులు నిల్వ చేశారు. కానీ అందుకు భిన్నంగా ధరలు పతనమవ్వడంతో వారి అంచనాలు తారుమారు అయ్యాయి.అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందా? ఎగుమతులు ఎప్పుడు ప్రారంభమై కొబ్బరి ధర ఆశాజనకంగా మారుతుందా? అని కోనసీమ రైతులు, వ్యాపారులు ఎదురు చూస్తున్నారు.



## వంటగదిలో 'డిజిటల్' విప్లవం

- ఎలక్ట్రిక్ పొయ్యిల వైపు పరుగులు
- స్టవ్‌లు, రైస్ కుక్కర్లకు భారీ డిమాండ్

**టీ మీడియా ,మార్చి 12, విజయవాడ :** కాలం మారుతోంది. ఆ మారుతున్న కాలంతో పాటు మన వంట గదులు కూడా మారక తప్పని పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు కట్టెల పొయ్యి నుంచి గ్యాస్ స్టవ్ వరకు వచ్చిన మనం, ఇప్పుడు గ్యాస్ నుంచి 'డిజిటల్ కుకింగ్' వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం వల్ల వచ్చిన ఈ ఇంధన సంక్షోభం మనకు సరికొత్త పాఠాలు నేర్పిస్తోంది. ఇండక్షన్ స్టవ్‌లైనా, స్మార్ట్ మల్టీ కుక్కర్లైనా, ఇవి ఇకపై కేవలం విలాసవంతమైన వస్తువులు మాత్రమే కాదు. ఇవి మన జేబును, కడుపును రక్షించే ఆయుధాలుగా మారబోతున్నాయి. ప్రతి ఇంట్లో గ్యాస్ సిలిండర్ అయిపోతుందనే భయం లేకుండా నిశ్చింతగా వంట చేసుకునేందుకు, ఆధునిక పరిజ్ఞానంతో వంటింటిని స్మార్ట్‌గా మార్చుకునేందుకు జనం పరుగులు తీస్తున్నారు.

### పట్టణాల్లో తప్పనిసరి

గ్యాస్ కొరత వస్తే పల్లెటూళ్లలో కట్టెల పొయ్యిలు వాడుకుంటారు. కానీ, పట్టణాల్లో ఆ పరిస్థితి ఉండదు. అపార్ట్‌మెంట్లలో కట్టెల పొయ్యిలు వెలిగించడం అసాధ్యం. అందుకే నగరవాసులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. గ్యాస్ ధరల భారాన్ని తగ్గించుకునేందుకు కరెంట్ పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. కరెంట్ పొయ్యిలు అనగానే కరెంట్ బిల్లు కాలిపోతుందేమో అని భయపడే రోజులు పోయాయి. గ్యాస్ ధరతో పోలిస్తే ఇండక్షన్ స్టవ్‌ల పవర్ వినియోగం చాలా తక్కువగా ఉంటుందని దుకాణదారులు అంటున్నారు. దీనిపై ఆహారం కూడా చాలా తొందరగా ఉడుకుతుంది. కేవలం రూ.3 వేలలోపే మంచి బ్రాండెడ్ ఇండక్షన్ స్టవ్‌లు దొరుకుతుండటంతో వినియోగదారులు వీటి వైపు మొగ్గు చూపుతున్నారంటున్నారు.ఇప్పుడు మార్కెట్లో వినియోగదారులు ఎక్కువగా ఇండక్షన్ స్టవ్‌లు అడుగుతున్నారు. గ్యాస్ కంటే ఇండక్షన్ పవర్ వినియోగం తక్కువగా ఉంటుంది. ఇంట్లో ఆహారం కూడా తొందరగా అవుతుంది. అలాగే రైస్ కుక్కర్ కూడా ఉపయోగించవచ్చు. ఆయిల్ లేకుండా హెల్తీ ఫుడ్ కోసం ఎయిర్ ఫ్రైయర్ తీసుకోవచ్చు. ఇందులో 88 శాతం లెస్ ఆయిల్ ఉంటుంది. 15 నిమిషాలలోపు ఫ్రై ఐటెమ్ అయిపోతుంది. దీనికోసం ప్రత్యేకంగా స్టాక్ కూడా తెప్పిస్తున్నాం. రూ. 3 వేలలోపే ఇండక్షన్‌లు దొరుకుతాయి. మైక్రోవేవ్స్ కూడా లభిస్తాయి. ఇందులో కేక్స్, బిర్యానీ, తందూరి ఐటెమ్స్ త్వరగా అవుతాయి." -దుకాణదారుడు

### ఎయిర్ ఫ్రైయర్లు, మైక్రోవేవ్‌లతో ట్రెండ్

వంటగదిలో కేవలం స్టవ్‌లు మాత్రమే కాదు, స్మార్ట్ పరికరాల హవా కూడా నడుస్తోంది. నూనె లేకుండా ఆరోగ్యకరమైన ఫుడ్ కోసం ఎయిర్ ఫ్రైయర్లను భారీగా కొనుగోలు చేస్తున్నారు. ఇందులో ఏకంగా 88 శాతం తక్కువ నూనెతో వంట చేసుకోవచ్చు. కేవలం 15 నిమిషాలలోపే ఫ్రై ఐటెమ్స్ రెడీ అయిపోతున్నాయి. అలాగే, కేక్స్, బిర్యానీ, తందూరి ఐటెమ్స్ త్వరగా చేసుకునేందుకు మైక్రోవేవ్ ఓవెన్లను ఆశ్రయిస్తున్నారు. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ల వాడకం కూడా విపరీతంగా పెరిగింది.

### నో స్టాక్, సాయంత్రానికే బోర్డులు

మార్కెట్లో ఎలక్ట్రిక్ కుకింగ్ ఐటెమ్స్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో డిమాండ్‌కు తగ్గట్లుగా సప్లై లేకపోవడం ఇప్పుడు వ్యాపారులకు కొత్త సమస్యగా మారింది. ఉదయం దుకాణానికి వస్తున్న స్టాక్, సాయంత్రానికే పూర్తిగా ఖాళీ అయిపోతోందని దుకాణదారులు చెబుతున్నారు. డిమాండ్ ఉన్నప్పటికీ కంపెనీల నుంచి సరఫరా సరిగ్గా లేదు. వినియోగదారులు కోరుకునే అన్ని బ్రాండ్ల వస్తువులు దొరకడం లేదంటున్నారు.

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం
సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం
ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365